సాక్షి
రంగారెడ్డి

శనివారం : 20 : జనవరి : 2024



చీర కొంగు మెడకు బిగించి

వికారాబాద్ మండలం పులుమద్ది గ్రామ సమీపంలో జరిగిన ఓ మహిళ హత్య కేసును పోలీసులు ఛేదించారు. 8లో▸



మహిళల రక్షణే ధ్యేయం

మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవని రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు హెచ్చరించారు. 8లో▸



ఫిజీ పర్యాటక అభివృద్ధికి..

ఫిజీలో పర్యాటక రంగ అభివృద్ధికి భారత్ సహకారం ఎంతో అవసరమని ఆ దేశ ఉప ప్రధాని విలియమే గవోక అన్నారు. 8లో▸

న్యూస్‌రీల్

మంత్రి తుమ్మలను కలిసిన డీసీసీబీ చైర్మన్



తుర్కయంజాల్: వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావును శుక్రవారం డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లాలో సహకార సంఘాల అభివృద్ధికి సహకరించాలని కోరినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట నాయకులు ఆర్ల కృష్ణ తదితరులు ఉన్నారు.

జల్‌పల్లిని సందర్శించిన అదనపు కలెక్టర్

పహాడీషరీఫ్: జల్‌పల్లి మున్సిపల్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ శుక్రవారం సందర్శించారు. త్వరలో ప్రవేశపెట్టనున్న ప్రీ బడ్జెట్‌కు సంబంధించి మున్సిపల్ కమిషనర్ ఎస్.వసంతతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీకి సంబంధించిన ఆస్తిపన్ను వివరాలపై ఆరా తీశారు.

ఇబ్రహీంపట్నం సీఐ బదిలీ

ఇబ్రహీంపట్నం: స్థానిక సీఐ గోవింద్‌రెడ్డి మేడిపల్లి పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో పి.ఆంజనేయులు ఇక్కడికి రానున్నారు. ఈ మేరకు రాచకొండ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. కొత్త సీఐగా ఆంజనేయులు శనివారం బాధ్యతలు చేపట్టనున్నట్లు సమాచారం.

ఆల్‌ది బెస్ట్.. బల్‌రాం

- రెండో అతిపెద్ద మంచు పర్వతం ఎక్కనున్న గిరిజనబిడ్డ
- అమెరికాకు పయనం



బొంరాస్‌పేట: రక్తం గడ్డకట్టే 25హై ఆల్టిట్యూడ్‌లో సాగే మంచు పర్వతం ఎక్కే సాహసానికి పూనుకున్నాడు మన తెలంగాణ గిరిజన బిడ్డ. పర్వతారోహణంలో 2018లో గిన్నీస్‌బుక్ రికార్డు సాధించిన వికారాబాద్ జిల్లా ఉమ్మడి బొంరాస్‌పేట మండలం సత్తర్‌కుంటతండాకు చెందిన బల్‌రాం రాథోడ్ అమెరికా ఖండంలోని సౌత్ అర్జెంటినా దేశంలోని ప్రపంచంలో రెండవ ఎత్తైన మౌంట్ అకాంకగూవా మంచు పర్వతం 6962 మీటర్లు(2,283ఫీట్లు) ఎక్కేందుకు ఇటీవల ఎన్నికయ్యాడు. 21 రోజుల పాటు మంచు పర్వతాల్లో సాగే ఈ ప్రయాణం కోసం శుక్రవారం శంషాబాద్ విమానాశ్రయం నుంచి బయలుదేరాడు. ఈ సాహసప్రయాణంలో విజయం సాధించి ప్రపంచంలో తెలంగాణ సత్తా చాటిచెప్పాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

అద్దెకు ఇవ్వబడును

- బీజేపీ తాండూరు కార్యాలయానికి టులెట్ బోర్డు
- జనసేనకు అసెంబ్లీ సీటు ఇవ్వటంతో నేతల గుర్రు
- కొత్త కార్యాలయం వెతికే పనిలో 'కొండా' అనుచరులు

తాండూరు: బీజేపీకి బలంగా ఉన్న తాండూరు నియోజవకర్గంలో పార్టీ కార్యాలయం మూత పడింది. ఇక్కడ పార్టీని నడిపించేందుకు సరైన నాయకుడు లేకపోవడంతో గతంలో అసెంబ్లీ టికెట్ ఆశించి భంగపడిన నాయకులు ఇప్పుడు లోక్‌సభ ఎన్నికల ముందు కావాలనే పార్టీ కార్యాలయ భవనాన్ని ఖాళీ చేశారని స్థానికంగా చర్చ జరుగుతోంది. వివరాల్లోకి వెళ్తే.. తాండూరు పట్టణంలోని హైదరాబాద్ మార్గంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యు.రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యాలయ భవనాన్ని మూడేళ్ల క్రితం అందుబాటులోకి తీసుకొచ్చారు. నాటి నుంచి పార్టీ కార్యకలాపాలన్నీ ఈ భవనంలోనే కొనసాగుతూ వచ్చాయి. ఈ క్రమంలో గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో తాండూరు బీజేపీ టికెట్ కోసం యు.రమేష్‌కుమార్, ఆ పార్టీ సీనియర్ నేత నరేష్ మహరాజ్‌తోపాటు మరికొందరు పోటీ పడ్డారు. నియోజవర్గానికి చెందిన వీరందరినీ కాదని జనసేన పార్టీకి చెందిన నాయకుడికి ఆ పార్టీ టికెట్ కేటాయించింది.

అసెంబ్లీ సీటు కేటాయింపు నుంచి అలక..

తాండూరులో అస్థిత్వం లేని జనసేన పార్టీ అభ్యర్థికి టికెట్ ఎలా ఇస్తారని అప్పట్లో పెద్ద రచ్చే జరిగింది. ఇదంతా మనసులో పెట్టుకున్న స్థానిక నేతలు రానున్న లోక్‌సభ, స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని తాండూరులో పార్టీ కార్యాలయాన్ని ఖాళీ చేసి వెళ్లిపోయినట్లు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ప్రస్తుతం పార్టీ నేతలు వస్తే ఎక్కడ మీటింగ్‌లు నిర్వహించాలో కూడా తెలియని పరిస్థితి ఉంది. లోక్‌సభ ఎన్నికల కోసం వెంటనే కొత్త భవనాన్ని అద్దెకు తీసుకునేందుకు మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అభిమానులు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

పట్నం చెత్త పల్లెకు వేత



మొయినాబాద్ మండలంలోని ఓ డంపింగ్ యార్డులో నగరం నుంచి తెచ్చి పడేసిన చెత్త



చెత్త తీసుకొచ్చిన ఆటో

జోరుగా చెత్త తరలింపు

- గ్రామాల్లో యథేచ్ఛగా డంపింగ్
- కాల్చివేతతో వెలువడుతున్న కాలుష్యం
- ఆందోళనకు గురవుతున్న స్థానికులు

మొయినాబాద్: పట్నం చెత్త పల్లెకు చేరుతోంది. చెత్త డంపింగ్ పేరుతో దందా కొనసాగుతోంది. నిత్యం వాహనాల్లో చెత్త తీసుకొచ్చి ప్రభుత్వ భూముల్లో పారబోస్తున్నారు. 111 జీవో అమల్లో ఉన్న మొయినాబాద్ మండలంలో కాలుష్య కారకమైన బైలర్లను ఏర్పాటు చేసి చెత్త కాలుస్తూ వాయు కాలుష్యానికి కారణమవుతున్నారు. మరోవైపు జంటజలాశయాల చెంత సైతం చెత్త డంపింగ్ చేస్తున్నారు. జంట జలాశయాలైన గండిపేట, హిమాయత్‌సాగర్ జలాశయాల మధ్యలో హైదరాబాద్ మహానగరానికి అతి చేరువలో ఉన్న మొయినాబాద్ మండలం కాలుష్య కోరల్లో చిక్కుతోంది. నగరంలోని గచ్చిబౌలి, నానక్‌రామ్‌గూడ, ఖాజాగూడ, సన్‌సిటీ, బండ్లగూడ తదితర ప్రాంతాల నుంచి వ్యర్థాలను తీసుకొచ్చి మొయినాబాద్ పరిధిలో పారబోస్తున్నారు. మండలంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములను డంపింగ్ యార్డులుగా మార్చేస్తున్నారు. దీనికి తోడు స్థానికంగా గ్రామాల్లో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డులను సైతం వినియోగించుకుంటున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో చెత్త డంపింగ్ చేసే కాంట్రాక్టర్లు చేతులు కలిపి నగరం నుంచి చెత్తను గ్రామాల్లోని డంపింగ్‌యార్డుల్లో నింపేస్తున్నారు. ఆ చెత్తనంతా కాలుస్తుండడంతో పొగ కమ్ముకుని వాయుకాలుష్యం ఏర్పడుతోంది.

111 జీవో అమల్లో ఉన్నా..

మొయినాబాద్ మండలంలో 111 జీవో అమల్లో ఉంది. గండిపేట, హిమాయత్‌సాగర్ జలాశయాల పరిరక్షణకోసం 1996లో అప్పటి ప్రభుత్వం ఈ జీవో తీసుకొచ్చింది. నిబంధనల ప్రకారం ఈ ప్రాంతంలో కాలుష్యం వెదజల్లే పరిశ్రమలు ఏర్పాటు చేసే అవకాశం లేదు. గ్రామాల్లోని వ్యర్థాలను సైతం నీటిలో కలవకుండా చర్యలు తీసుకోవాలి. కానీ ఈ నిబంధనలను పట్టించుకోకుండా హిమాయత్‌నగర్ రెవెన్యూలోని గ్రామ పంచాయతీ డంపింగ్ యార్డులో నగరానికి చెందిన ఓ కాంట్రాక్టర్ చెత్తను కాల్చేందుకు బైలర్ ప్లాంట్ ఏర్పాటు చేశాడు. హిమాయత్‌నగర్ పంచాయతీతోపాటు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి చెత్తను తీసుకొచ్చి డంపింగ్ యార్డులో వేస్తున్నారు. ఆ చెత్తనంతా బైలర్‌లో వేసి కాల్చేస్తున్నారు. హిమాయత్‌నగర్ పంచాయతీకో సంఅంటూ ఏర్పాటు చేసిన బైలర్ ప్లాంటుతో ఆకాంట్రాక్టర్ నగరం నుంచి చెత్తను తీసుకొచ్చి కాలుస్తూ దందా కొనసాగిస్తున్నాడు. ఇదే కాకుండా ఇంకొంత మంది చెత్త డంపింగ్ కాంట్రాక్టర్లు వివిధ ప్రాంతాల్లోని హోటళ్లు, హాస్పిటల్స్, కంపెనీల్లోని చెత్తను రాత్రి సమయాల్లో తీసుకొచ్చి మండలంలోని ప్రభుత్వ భూములు, ఖాళీ స్థలాల్లో పార బోస్తున్నారు. ఇది ఇలాగే కొనసాగితే మొయినాబాద్ మండలం మరో జవహర్‌నగర్‌గా మారే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

స్థానిక చెత్తను కాల్చడానికే..



మా గ్రామంలో సేకరించిన చెత్తను కాల్చడానికే డంపింగ్ యార్డులో బైలర్ ప్లాంటు ఏర్పాటు చేయడానికి అవకాశం ఇచ్చాం. కొంతమంది రాత్రి సమయాల్లో చెత్త, వ్యర్థాలను తెచ్చి హిమాయత్‌నగర్ పరిసరాల్లో పారబోస్తున్నారు. అలాంటి వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలి.

– మంజుల, సర్పంచ్, హిమాయత్‌నగర్

ఎలాంటి అనుమతి ఇవ్వలేదు



హిమాయత్‌నగర్‌లో చెత్తను కాల్చడంకోసం బైలర్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి ఎలాంటి అనుమతి ఇవ్వలేదు. పంచాయతీలో తీర్మానం చేసి అనుమతి ఇచ్చినట్లు తెలిసింది. డంపింగ్ యార్డుకు పంచాయతీ పరిధిలోని చెత్త కాకుండా ఇతర ప్రాంతాల నుంచి తీసుకొచ్చి వేస్తే నిర్వాహకులపై చర్యలు తీసుకుంటాం.

– వెంకటేశ్వరరెడ్డి, ఎంపీఓ, మొయినాబాద్



సమావేశంలో మాట్లాడుతున్న రాజిరెడ్డి

భూ సర్వే చేపట్టాలి

భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి

షాబాద్: రాష్ట్రవ్యాప్తంగా భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం సర్వే చేయాలని భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి డిమాండ్ చేశారు. మండల పరిధిలోని నాగర్‌గూడ కృష్ణ దేవాలయం ఆవరణలో శుక్రవారం జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో భూ సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ధరణి పేరుతో గత ప్రభుత్వం చేసిన తప్పులతో అనేక మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం వెంటనే భూముల సర్వే నిర్వహించాలని కోరారు. కమతాల ఏకీకరణ చేస్తే 80 శాతం వరకు సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై భారతీయ కిసాన్ సంఘ్ దశాబ్దాలుగా పోరాటం చేస్తోందన్నారు. రైతులు ప్రధానంగా విద్యుత్, రెవెన్యూ, మార్కెటింగ్ సమస్యలు ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. సమస్యలు పరిష్కారం కావాలంటే రైతులకు ఒక వేదిక ఉండాలన్నారు. వేదికను పటిష్టపరిచేందుకు సభ్యత్వ నమోదు ఉపయోగపడుతుందని.. ప్రతి గ్రామంలో సభ్యత్వాలు చేయాలని సూచించారు. భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు గడిగె గజేందర్‌గౌడ్ మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు దాటిన స్త్రీ, పురుషుల్లో ఎవరైనా సభ్యులుగా చేరొచ్చని చెప్పారు. ప్రతి కుటుంబం నుంచి సభ్యత్వాలు ఉండేలా ప్రయత్నం చేయాలన్నారు. భూమి లేని నిరుపేదలను సైతం సభ్యులుగా చేర్చుకుంటే వారి సమస్యలపై కూడా పోరాటం చేసి న్యాయం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాధవరెడ్డి, పాలమూరు జిల్లా కార్యదర్శి నరేందర్‌రెడ్డి, మొయినాబాద్, చేవెళ్ల, శంకర్‌పల్లి, షాబాద్, శంషాబాద్, కొందుర్గు, చౌదరిగూడ, షాద్‌నగర్ మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, భారతీయ కిసాన్ సంఘ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు కృషి

మహేశ్వరం డీసీపీ సునితా రెడ్డి



మాట్లాడుతున్న డీసీపీ సునితా రెడ్డి

పహాడీషరీఫ్: పహాడీషరీఫ్, బాలాపూర్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో నేరాల నియంత్రణ కోసం దృష్టి సారించినట్టు మహేశ్వరం డీసీపీ డి.సునితా రెడ్డి తెలిపారు. బాలాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని షాహిన్‌నగర్‌లో శుక్రవారం శాంతి కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీసీపీ మాట్లాడుతూ.. ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి చాలా మంది నేరాలు చేస్తున్నారన్నారు. అలాంటి వారి విషయంలో ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. ముఖ్యంగా డ్రగ్స్‌పై యువతకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్టు చెప్పారు. ఈ ప్రాంతాన్ని నేర రహితంగా ఉంచేందుకు స్థానిక నాయకులు పోలీసులకు సహకరించాలని కోరారు.రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నామని, క్రమం తప్పకుండా నేరాలకు పాల్పడుతున్న వారిపై పీడీ యాక్టులు నమోదు చేస్తామన్నారు. చిన్నారులపై జరుగుతున్న లైంగిక దాడులను అరికట్టేందుకు పోక్సో యాక్ట్‌పై విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో మహేశ్వరం ఏసీపీ శ్రీనివాస్ యాదవ్, బాలాపూర్, పహాడీషరీఫ్, మహేశ్వరం, కందుకూరు పోలీస్‌స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు వెంకటే్ రెడ్డి, సత్యనారాయణ, ముని, విష్ణువర్ధన్ రెడ్డి, జల్‌పల్లి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్లా సాది, ఇతర నాయకులు పాల్గొన్నారు.

'ప్రత్యేక ఓటరు నమోదు'పై దృష్టి

కలెక్టర్ శశాంక



సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ శశాంక

సాక్షి, రంగారెడ్డిజిల్లా: ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంపై దృష్టి కేంద్రీకరించాలని కలెక్టర్ శశాంక అన్నారు. ఈ నెల 20,21 తేదీల్లో నిర్వహించే ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం సందర్భంగా 18–19 సంవత్సరాల వయస్సు గల యువ ఓటర్లపై దృష్టి సారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లోక్‌సభ ఎన్నికల సన్నద్ధతలో భాగంగా శుక్రవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ.. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తు ఫారాలను పూర్తి చేస్తామని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో గురువారం సమావేశం నిర్వహించినట్టు చెప్పారు. ప్రతి బుధవారం అసెంబ్లీ నియోజకవర్గాల స్థాయిలో, గురువారం జిల్లా స్థాయిలో రాజకీయ పార్టీల వారితో సమావేశం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు ప్రతిమాసింగ్, భూపాల్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, ఆర్డీఓలు సూరజ్ కుమార్, సాయిరామ్, శ్రీనివాస్, మల్లయ్య, అనంతరెడ్డి, ఎన్నికల విభాగం అధికారి సైదులు, డిప్యూటీ తహసీల్దార్ బీఎస్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ మిల్లింగ్ ప్రక్రియను పూర్తి చేయాలి

ఈ నెలాఖరు వరకు సీఎంఆర్ మిల్లింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ కె.శశాంక తెలిపారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం భవనంలోని సమావేశ మందిరంలో సీఎంఆర్ మిల్లింగ్ ప్రక్రియపై పౌర సరఫరాల అధికారులు, సంస్థ మేనేజర్, మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెలాఖరు వరకు మిల్లర్లకు కేటాయించిన లక్ష్యం మేర సీఎంఆర్ మిల్లింగ్ ప్రక్రియ పూర్తి చే యాలని చెప్పారు. పౌర సరఫరాల అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి, పౌర సరఫరాల అధికారి మనోహర్ రాథోడ్, పౌరసరఫరాల సంస్థ మేనేజర్ విజయలక్ష్మి, మిల్లర్ అసోసియేషన్ ప్రతినిధులు, మిల్లర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఓట్ల లెక్కింపు, స్ట్రాంగ్‌రూమ్ కోసం భవన పరిశీలన

చేవెళ్ల: లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు, స్ట్రాంగ్‌రూమ్‌ల ఏర్పాటుకోసం చేవెళ్ల పరిసర ప్రాంతంలో అనువైన స్థలం ఉండాలని పరిశీలిస్తున్నట్లు కలెక్టర్ కె.శశాంక చెప్పారు. చేవెళ్ల లోక్‌సభ స్థానం పరిధిలోని ఏడు నియోజకవర్గాలకు సంబంధించి ఎన్నికల కౌంటింగ్, స్ట్రాంగ్ రూమ్ కోసం అనువైన స్థల ఎంపికలో భాగంగా శుక్రవారం చేవెళ్లలోని బండారు శ్రీనివాస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలను ఆయన సంబంధిత అధికారులతో కలిసి సందర్శించారు. ఈ భవనానికి సంబంధించి బ్లూప్రింట్ మ్యాప్‌ను పరిశీలించారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా కౌంటింగ్ ప్రక్రియ సాఫీగా నిర్వహించేందుకు ఈ కళాశాల భవనం అనుకులంగా ఉంటుందా లేదా అని పూర్తి వివరాలు సేకరించాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట చేవెళ్ల ఆర్డీఓ సాయిరాం, ఆర్ఐ రాజేశ్, సీఐ లక్ష్మారెడ్డి, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

భూ సమస్యలు లేని గ్రామాలే లక్ష్యం

- భూ న్యాయ నిపుణుడు, లీఫ్స్ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ సునీల్‌కుమార్



భూ న్యాయ శిబిరంలో మాట్లాడుతున్న డాక్టర్ సునీల్‌కుమార్

యాచారం: రాష్ట్రంలో భూ సమస్యలు లేని గ్రామాలే లక్ష్యంగా కృషి చేస్తున్నట్టు భూ న్యాయ నిపుణుడు, లీఫ్స్ (లీగల్ ఎంపవర్‌మెంట్ అండ్ అసిస్టెన్స్ ఫర్ ఫార్మర్స్ సొసైటీ) సంస్థ అధ్యక్షుడు డాక్టర్ సునీల్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని మంతన్‌గౌరెల్లిలో శుక్రవారం ధరణి పునర్నిర్మాణ కమిటీ సభ్యుడు ముదిరెడ్డి కోదండరెడ్డితో కలిసి భూ న్యాయ శిబిరాన్ని ప్రారంభించారు. రైతుల నుంచి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా సునీల్‌కుమార్ మాట్లాడుతూ.. ధరణి పోర్టల్‌లోని అనేక సమస్యలతో రైతులు తమకున్న భూముల రికార్డులు సక్రమంగా ఉన్నాయో.. లేవోనని నిత్యం కంటి మీద కునుకు లేకుండా గడుపుతున్నారని అన్నారు.రాష్ట్రంలో పర్యటించి 125 రకాలకు పైగా భూ సమస్యలున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. వాటిని ఎలా పరిష్కరించాలి, రైతులకు ఎలా మేలు చేయాలనే ఉద్దేశంతో క్షేత్రస్థాయిలోనే సమస్యలను గుర్తించి పరిష్కరించేలా దృష్టి సారించినట్టు పేర్కొన్నారు. ఇందు కోసం భూ హక్కుల పరీక్షలు చేస్తున్నట్లు చెప్పారు. భూమికి భూసార పరీక్షలు.. మనుషులకు ఆరోగ్య పరీక్షలు ఎలాగో..అలాగే భూ హక్కుల పరీక్షలని స్పష్టం చేశారు. మండలంలోని 24 పంచాయతీల్లో భూ న్యాయ శిబిరాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

సద్వినియోగం చేసుకోండి

భూ న్యాయ శిబిరాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ధరణి పునర్నిర్మాణ కమిటీ సభ్యుడు ముదిరెడ్డి కోదండరెడ్డి సూచించారు.కేసీఆర్ సర్కార్ తెచ్చిన ధరణి పోర్టల్‌తో రైతులు పూర్తిగా నష్టపోయారని అన్నారు. చిన్న సమస్యలకు కూడా కలెక్టర్, సీసీఎల్ఏ కార్యాలయాల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భూ రికార్డుల్లో మళ్లీ సమస్యలు తలెత్తకుండా సవరణలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో వలంటీర్లతో సమావేశమై భూ న్యాయ శిబిరాల్లో భూ సమస్యలపై వివరాలు నమోదు చేసే విధానంపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో యాచారం మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కె.శ్రీనివాస్‌రెడ్డి, మంతన్‌గౌరెల్లి, నల్లవెల్లి ఎంపీటీసీ సభ్యులు కొర్ర జ్యోతి, లక్ష్మీపతిగౌడ్, మంతన్‌గౌరెల్లి మాజీ ఎంపీటీసీ సభ్యుడు అరవింద్‌నాయక్, నానక్‌నగర్ మాజీ సర్పంచ్ ముత్యాల వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

నమ్మకాన్ని వమ్ము చేయను

- పార్టీ పటిష్టతకు నిరంతరం కృషి
- సమన్వయంతో ముందుకు సాగుతా
- ప్రాణం ఉన్నంత వరకు ఇదే పార్టీలో..
- వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపే లక్ష్యం
- 'సాక్షి'తో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి



సాక్షి, రంగారెడ్డిజిల్లా: నిత్యం కేడర్‌కు అందుబాటులో ఉంటూ.. సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేస్తూ.. అందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్న నేతకే బీజేపీ పెద్దలు మరోసారి పట్టం కట్టారు. జిల్లా అధ్యక్ష బాధ్యతలను వరుసగా నాలుగో సారి బొక్క నర్సింహారెడ్డికే కట్టబెట్టారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఆయనను కలిసిన 'సాక్షి'తో ప్రత్యేకంగా మాట్లాడారు. వివరాలు ఆయన మాటల్లోనే..

రాజకీయ నేపథ్యం లేకుండానే..

మాది కందుకూరు మండలం కొత్తగూడ. 1965లో ఓ సాధారణ రైతు కుటుంబంలో జన్మించా. నాకు ఎలాంటి రాజకీయ నేపథ్యం లేదు. పదో తరగతిలోనే ఆర్ఎస్ఎస్‌కు ఆకర్షితుడినయ్యా. 1981 నుంచి 84 వరకు ఏబీవీపీలో పని చేశా. 1984లో బీజేపీలో చేరి, కొత్తగూడ గ్రామశాఖ అధ్యక్షుడిగా ఎన్నికయ్యా. 1985లో కందుకూరు మండల అడ్‌హాక్ కమిటీ అధ్యక్షుడిగా పనిచేశా. 1992 నుంచి 2000 వరకు బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా, 2000 నుంచి 2009 వరకు కిసాన్ మోర్చాలో వివిధ బాధ్యతలు నిర్వర్తించా. 2009నుంచి నుంచి 2016 వరకు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సేవలు అందించా. 2016 నుంచి వరుసగా మూడుసార్లు జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికయ్యా. తాజాగా నాలుగోసారి కూడా అధిష్టానం మళ్లీ నన్నే ఎంపిక చేసింది.

వాజ్‌పేయే స్ఫూర్తి..

విద్యార్థి దశ నుంచే జాతీయ భావజాలాన్ని అలవర్చుకున్నా. మాజీ ప్రధాని అటల్‌బిహారీ వాజ్‌పేయి ప్రసంగాలతో స్ఫూర్తి పొందా. పట్టుదలతో పాటు క్రమశిక్షణ అలవర్చుకున్నా. గొంతులో ప్రాణం ఉన్నంత వరకు బీజేపీని వీడను. పార్టీ పెద్దలు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయను. క్షేత్రస్థాయి కేడర్‌తో పాటు జిల్లా స్థాయి లీడర్లను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతా. అభిప్రాయ, అంతర్గత విభేదాలకు తావివ్వను. గతంతో పోలిస్తే ప్రస్తుతం జిల్లాలో పార్టీ బలంగా ఉంది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులకు వచ్చిన ఓట్లే ఇందుకు నిదర్శనం.

లోక్‌సభ ఎన్నికల్లో సత్తా చాటుతాం

జిల్లా పరిధిలో నాలుగు ఎంపీ స్థానాలు ఉన్నాయి. చేవెళ్ల పరిధిలోకి చేవెళ్ల, మహేశ్వరం, శేరిలింగంపల్లి,రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గాలు వస్తుండగా, భువనగిరి పరిధిలో ఇబ్రహీంపట్నం అసెంబ్లీ నియోజకవర్గం ఉంది. మహబూబ్‌నగర్ లోక్‌సభా స్థానం పరిధిలో షాద్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గం వస్తుండగా, నాగర్‌కర్నూల్ పరిధిలో కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గం కొనసాగుతోంది. వచ్చే ఎన్నికల్లో ఆయా లోక్‌సభా స్థానాల్లో బీజేపీ తరఫు పోటీ చేయబోతున్న అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేస్తా. సంస్థాగతంగా ఎన్ని రాజకీయ ఒత్తిళ్లు ఎదురైనా లెక్క చేయను. పార్టీ కట్టుబాట్లను ధిక్కరించి, పార్టీకి నష్టం చేకూర్చే వారితో కఠినంగానే వ్యవహరిస్తా.

చీర కొంగు మెడకు బిగించి..

- మహిళ హత్య కేసును ఛేదించిన పోలీసులు
- ప్రాణం తీసిన వివాహేతర సంబంధం


సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ కోటిరెడ్డి

అనంతగిరి: వివాహేతర సంబంధం నిండు ప్రాణాన్ని బలికొంది. వికారాబాద్ మండలం పులుమద్ది గ్రామ సమీపంలో జరిగిన ఓ మహిళ హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఇందుకు సంబంధించిన వివరాలను శుక్రవారం జిల్లా ఎస్పీ కోటిరెడ్డి వికారాబాద్ పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ధారూరు మండలం రాజాపూర్‌కు చెందిన తలారి బాబు అలియాస్ అవుసుపల్లి బాబు పటాన్‌చెరు సమీపంలోని తెల్లాపూర్‌లో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. చేవెళ్ల గ్రామానికి చెందిన ఎర్రోళ్ల అనుసూజ(35)కు భర్త ఐదేళ్ల క్రితం మృతి చెందాడు. ఈ క్రమంలో ఆమెకు పనిచేసే చోట మూడేళ్ల క్రితం బాబుతో పరిచయడం ఏర్పడి వివాహేతర సంబంధానికి దారి తీసింది. బాబు ఆమెకు అవసరం ఉన్నప్పుడల్లా డబ్బులు ఇచ్చేవాడు. తిరిగి ఇవ్వాల్సిందిగా అతడు కోరాగా అందుకు ఆమె నిరాకరించింది. దీంతో వేరొకరితో అక్రమ సంబంధం పెట్టుకుందని అనుమానం పెంచుకొని అనుసూజను చంపడానికి బాబు నిర్ణయించుకున్నాడు.

మాయమాటలు చెప్పి

అనుసూజకు ఈ నెల 14న మాయమాటలు చెప్పి వికారాబాద్‌కు బాబు తీసుకువచ్చాడు. పులుమద్ది గ్రామ శివారు వద్ద మద్యం తాగారు. అక్రమ సంబంధం అనుమానంతో గొడవకు దిగి ఆమె ముఖంపై పిడిగుద్దులతో విరుచుకుపడి, చీర కొంగుతో మెడకు బిగించి హత్య చేశాడు. ఆమె మృతి చెందినదని నిర్ధారించుకుని పక్కనే ఉన్న చిన్న కాల్వలో పడేసి దహనం చేశాడు. మరుసటి రోజు ఉదయం గ్రామస్తులు పొలాలకు వెళ్లేటప్పుడు మృతదేహాన్ని గమనించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతురాలి సెల్‌ఫోను ఆధారంగా విచారణ ప్రారంభించారు. చివరగా బాబుతో మాట్లాడినట్లు గుర్తించారు. ఈ క్రమంలో అతడిని గురువారం రాత్రి అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని అంగీకరించాడని ఎస్పీ తెలిపారు. 2016లో ఓ హత్య కేసులో వికారాబాద్ పీఎస్‌లో బాబుపై కేసు ఉందని వివరించారు. మృతురాలి వద్ద ఉన్న బంగారం(చెవికమ్మలు), కాళ్ల కడియాలు, సెల్‌ఫోన్ తీసుకెళ్లి కేసును పక్కదారి పట్టించే ప్రయత్నం చేశాడన్నారు. నిందితున్ని రిమాండ్ తరలిస్తామన్నారు. కేసును 48 గంటల్లోనే ఛేదించినందుకు గాను ఏఎస్పీ రవీందర్ రెడ్డి, డీఎస్పీ నర్సింలు, సీఐలు టి.శీను, ఆంజనేయులు, ఎస్ఐలు సంతోష్, భరత్ భూషన్, అనితతో పాటు పలువురు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

అనుమానాస్పద మృతి

మల్కాజిగిరి: అనుమానాస్పద స్థితిలో దంపతులు మృతి చెందిన సంఘటన మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ లక్ష్మణ్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మల్లికార్జుననగర్‌కు చెందిన శ్రీనివాస్(47) బార్బర్‌గా పనిచేస్తుండగా అతని భార్య రమాదేవి(37)టైలరింగ్ పని చేసేవారు. ఈ నెల 17న రాత్రి వీరి కుమార్తె సుష్మిత అదే ప్రాంతంలో ఉంటున్న బంధువుల ఇంటికి వెళ్లింది. మరుసటి రోజు ఇంటికి వచ్చిన ఆమె తలుపు తట్టినా స్పందించకపోవడంతో కిటికీ తెరచి చూడగా, తండ్రి ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఉన్నట్లు గుర్తించింది. పోలీసులకు సమాచారం అందించారు. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నట్లు మృతురాలి తల్లి యాదమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

మహిళల రక్షణే ధ్యేయం


కౌన్సెలింగ్ ఇస్తున్న షీ టీమ్ పోలీసులు

- మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవు
- షీ టీమ్‌కు పట్టుబడిన వారికి కౌన్సెలింగ్
- రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు

నాగోలు: మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవని రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు అన్నారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ నెల 1 నుంచి 15 వరకు దాదాపు 118 మంది ఆకతాయిలను రాచకొండ షీ టీమ్స్ అదుపులోకి తీసుకున్నారు. వీరిలో 54 మంది మేజర్లు, 64 మంది మైనర్లు ఉన్నారు. ఫోన్ల ద్వారా వేదించినవి 30, వాట్సాప్, మెసేజ్‌ల ద్వారా వేధించిన కేసులు 20, సోషల్ మీడియా కేసులు 33, నేరుగా వేధించిన కేసులు 55 కేసులు ఉన్నాయి. ఇందులో నలుగురిపై క్రిమినల్ కేసులు, 53 మందిపై పెట్టి కేసులు నమోదు చేశారు. వారికి శుక్రవారం ఎల్‌బీనగర్‌లోని రాచకొండ సీపీ క్యాంప్ కార్యాలయంలో భూమిక ఉమెన్స్ కలెక్టివ్ ఎన్‌జీవో వారి అధ్వర్యంలో వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాచకొండ సీపీ మాట్లాడుతూ మాట్లాడుతూ మహిళలను వేధించే పోకిరీలను వదిలిపెట్టే ప్రసక్తి లేదని, మహిళలు నిర్భయంగా షీ టీమ్స్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, మెట్రో స్టేషన్లు, స్కూళ్లు, కాలేజీలు, బహిరంగ ప్రదేశాలలో మఫ్టీలో తిరుగుతూ డెకాయ్ ఆపరేషన్లు చేస్తున్నారన్నారు. బాధితులు వెంటనే రాచకొండ వాట్సాప్ నెంబర్ 8712662111లో ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో షీ టీమ్స్ డీసీపీ ఉషా విశ్వనాథ్, ఏసీపీ వెంకటేశం, సీఐ పరశురాం, అడ్మిన్ ఎస్ఐ రాజు, షీ టీమ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా సంరక్షణ నిఘా రిజిస్టర్

పోకిరీల ప్రవర్తనపై 6 నెలలు ప్రత్యేక నిఘా

సాక్షి, సిటీబ్యూరో: మహిళ భద్రత, రక్షణ కోసం రాచకొండ పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. కొత్తగా మహిళా సంరక్షణ నిఘా రిజిస్టర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. మహిళలను లైంగిక వేధింపులకు, ఈవ్ టీజింగ్ వంటి కేసులలో నిందితులపై ఆరు నెలల పాటు ప్రత్యేకంగా నిఘా పెట్టడమే ఈ రిజిస్టర్ ఉద్దేశమని కమిషనర్ జీ సుధీర్‌బాబు తెలిపారు. శుక్రవారం నేరేడ్‌మెట్‌లోని రాచకొండ కమిషనరేట్‌లో ఈ రిజిస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. బాధిత మహిళలకు ఆకతాయిల నుంచి కక్షపూరిత వేధింపులు, దాడులు వంటివి పునరావృతం కాకుండా చేయడంతో పాటు నిందితుల ప్రవర్తన, వారి కార్యకలాపాలపై నిఘా ఉంచుతామన్నారు. సంబంధిత పోలీసు స్టేషన్ హౌస్ అధికారి (ఎస్‌హెచ్‌ఓ), సెక్టార్ ఎస్ఐల ఆధ్వర్యంలో ఈ రిజిస్టర్ నిర్వహిస్తారన్నారు. బాధితులకు లేదా వారి కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా, అవసరమైన పక్షంలో వ్యక్తిగతంగా భద్రత, ఇతరత్రా రక్షణ కల్పిస్తారన్నారు.



అక్రమ నిర్మాణాలు చేపట్టిన ముగ్గురికి జైలు

యాచారం: పట్టా భూమిలో అక్రమంగా గోడలు నిర్మించినందుకు ముగ్గురికి ఇబ్రహీంపట్నం న్యాయస్థానం శుక్రవారం రెండు నెలల సాధారణ జైలు శిక్షతో పాటు ఒక్కోక్కరికి రూ.1,500 జరిమానా విధించింది. వివరాలు ఇలా ఉన్నాయి. ఎల్బీనగర్‌కు చెందిన జనార్దన్ రెడ్డి 2018లో నందివనపర్తి గ్రామంలోని సర్వే నంబరు 360లో 9 ఎకరాల 6 గుంటల పట్టా భూమిని కొనుగోలు చేశాడు. అప్పట్లో ఆ భూమిలో నగరానికి చెందిన ఎండీ బషీర్, ఎండీ నజీర్, ఎండీ జహూర్‌లు అక్రమంగా గోడ నిర్మించారు. రైతు జనార్దన్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన యాచారం పోలీసులు పూర్తి ఆధారాలు సేకరించి ఇబ్రహీంపట్నం కోర్టుకు సమర్పించారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం శుక్రవారం ఎండీ బషీర్, ఎండీ నజీర్, ఎండీ జహూర్‌లకు రెండు నెలల సాధారణ జైలు శిక్షతో పాటు రూ.1,500 చొప్పున జరిమానా విధించినట్లు యాచారం సీఐ సైదయ్య తెలిపారు.

చెరువులో పడి వ్యక్తి గల్లంతు!


ఈశ్వర్‌గౌడ్ (ఫైల్)

కొత్తూరు: చెరువులో పడి ఓ వ్యక్తి గల్లంతయిన సంఘటన కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని కుమ్మరిగూడ గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన ఈశ్వర్‌గౌడ్(47) గురువారం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఆయన ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు రాత్రంతా వెతికారు. మరుసటి రోజు గ్రామ సమీపంలోని గోధుమకుంట చెరువు గట్టుపై ఆయన దుస్తులు కనిపించాయి. దీంతో కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం ఇవ్వగా ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బందితో కలిసి చెరువులో గాలించారు. సాయంత్రం అయినప్పటికీ ఆచూకీ లభ్యం కాకపోవడంతో గాలింపు చర్యలు నిలిపివేశారు.

ఆర్థిక ఇబ్బందులతో ఆటోడ్రైవర్ ఆత్మహత్య

రాజేంద్రనగర్: ఆటో ఫైనాన్స్ నెలసరి కిస్తీలను కట్టలేక ఓ ఆటో డ్రైవర్ ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .. కొడంగల్‌కు చెందిన ముడావత్ రాహుల్ (23) ఆటో డ్రైవర్. కాగా బతుకుదెరువు కోసం వచ్చాడు. ఈ క్రమంలో ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నాడు.

ఫిజీ పర్యాటక అభివృద్ధికి భారత్ సహకారం

- ఫిజీ దేశ ఉప ప్రధాని గవోక
- తమ దేశంలో వైద్య విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని ఐఎస్ఎమ్ ఎడ్యూటెక్‌కు వినతి



సాక్షి, సిటీబ్యూరో: ఫిజీ దేశంలో పర్యాటక రంగ అభివృద్ధికి భారతదేశ సహకారం ఎంతో అవసరమని, ఈ నేపథ్యంలో భారత్‌లో తన పర్యటన విజయవంతమైందని ఫిజీ దేశ ఉప ప్రధాని విలియమే గవోక అన్నారు. శుక్రవారం నగరంలోని ఐఎస్ఎమ్ ఎడ్యూటెక్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న ఆయన పర్యాటక రంగ అభివృద్ధి, ఇరు దేశాల సత్సంబంధాలకు అవసరమైన కృషి తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో రాజ్య సభ సభ్యులు, ప్రముఖ చలనచిత్ర కథకులు విజయేంద్రప్రసాద్, ఉగాండా దేశంలోని డాట్ నెట్ కంపెనీ ఛైర్మన్ వేణుగోపాల్, ఐఎస్ఎమ్ ఎడ్యూటెక్ సంస్థ డైరెక్టర్లు వై.జగన్ మోహన్, అర్క సాయి కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విలియమే గవోక మాట్లాడుతూ., భారత్ తరహాలో ఫిజీ దేశంలో వైద్యం, వైద్యవిద్య రంగానికి సంబంధించిన సమగ్రమైన వైద్య విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని ఐఎస్ఎమ్ ఎడ్యూటెక్ సంస్థను కోరారు. ఇందుకు అవసరమైన అన్నిరకాల సహాయ సహకారాలను తమ ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఫిజీ దేశంలో చలనచిత్ర రంగాన్ని అభివృద్ధి చేస్తామని, దీనికి సంబంధించిన నిర్మాణ బాధ్యతలను విజయేంద్ర వర్మకు అప్పగిస్తామన్నారు. ఫిజీ దేశం అద్భుతమైన ప్రదేశమని, ఆ దేశ నేపథ్యంలోని కథతో ఒక సినిమా చేయనున్నట్లు విజయేంద్ర ప్రసాద్ తెలిపారు. ఫిజీ దేశంలో ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో విశ్వ విద్యాలయాన్ని ఏర్పాటు చేసే బాధ్యత అప్పగించడం తమ సంస్థ కార్యదీక్షకు తార్కాణమని ఐఎస్ఎమ్ ఎడ్యూటెక్ వై.జగన్ మోహన్ తెలిపారు.

ప్రతి వ్యక్తిలో అంతర్గత సామర్థ్యాన్ని గుర్తించాలి

లక్డీకాపూల్: ప్రతి వ్యక్తిలో ఉండే అంతర్గతమైన సామర్థ్యాన్ని గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అమృత విశ్వ విద్యాపీఠం కులపతి మాతా అమృతానందమయి అన్నారు. విద్య మనోనేత్రాన్ని, బాహ్య నేత్రాన్ని తెరుచుకునేలా బోధన జరగాలన్నారు. అమృత విద్యాపీఠం ఆధ్వర్యంలో నాలుగు రోజులుగా ఆవిష్కరణ, పరిశోధన, సమర్థతపై కొనసాగుతున్న సదస్సులో శుక్రవారం ఆమె మాట్లాడుతూ విలువ ఆధారిత విద్య, ఇండిక్ స్టడీస్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంక్లూసిటివిటీ, పర్యావరణ వ్యవస్థ పునరుద్ధరణ తదితర అంశాలపై దృష్టి సారించినట్లు తెలిపారు. సదస్సులో సైన్స్ టెక్నాలజీ అధికారి డాక్టర్ అఖిలేష్ గుప్తా, డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఉపేంద్ర కుమార్ సింగ్, విద్యా పీఠం ప్రొవోస్ట్ డాక్టర్ మనీషా వి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మైనర్ ప్రేమ విషాదాంతం

అంబర్‌పేట్/కాచిగూడ: మైనర్ ప్రేమ రెండు కుటుంబాల్లో విషాదం నింపింది. గురువారం బాలికపై దాడికి పాల్పడిన బాలుడు శుక్రవారం రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన అంబర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు.. బాగ్ అంబర్‌పేట మల్లికార్జున నగర్‌కు చెందిన బాలుడు.. ఆరో తరగతి నుంచి తన ఇంటి సమీపంలో నివసించే ఓ అమ్మాయితో స్నేహంగా మెలిగి ఆమెపై ప్రేమ పెంచుకున్నాడు. వీరిద్దరూ పదో తరగతి పాసైన తర్వాత వేర్వేరు కళాశాలల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నారు. గురువారం సాయంత్రం బాలుడు.. బాలిక ఇంటికి వెళ్లి కత్తితో దాడి చేశాడు. అడ్డు వచ్చిన బాలిక సోదరిపై సైతం కత్తితో దాడి చేసి పారిపోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు కత్తిపోట్లకు గురైన ఇద్దరు బాలికలను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. బాలికలపై దాడి చేసిన బాలుడు ఘటనా స్థలం నుంచి పరారయ్యాడు. పోలీసులు తన కోసం వెతుకుతున్నట్లు భయాందోళనకు గురయ్యాడు. బాగ్ అంబర్‌పేట నుంచి శివంరోడ్ మీదుగా విద్యానగర్ రైల్వే స్టేషన్‌కు చేరుకున్నాడు. పట్టాలపై తల పెట్టి పడుకున్నాడు. అతని వెంటే వెళ్లిన పోలీసులు విద్యానగర్ రైల్వే స్టేషన్ నుంచి కాచిగూడ వైపు వెతికారు. విద్యానగర్ నుంచి ఉస్మానియా యూనివర్సిటీ వైపు వెతికితే బాలుడు ప్రాణాలతో పోలీసులకు దొరికేవాడు. పట్టాలపై తల పెట్టి పడుకున్న రైలు వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బాలుడి ఆత్మహత్య

సికింద్రాబాద్: ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ సమస్యల కారణంగా మనస్తాపానికిలోనైన ఓ బాలుడు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన అడ్డగుట్ట డివిజన్ తుకారాంగేట్ ఎంసీహెచ్ క్వార్టర్స్‌లో శుక్రవారం చోటు చేసుకుంది. తుకారాంగేట్ పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. ఎంసీహెచ్ క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న మురళి, లీలావతి దంపతులకు రాహుల్ (15), దుర్గాభవాని (13) సంతానం. వీరిద్దరూ పిల్లలు మిక్స్‌డ్ రైల్వే హై స్కూల్‌లో చదువుతున్నారు. మురళి మద్యానికి బానిస కావడంతో లీలావతి టైలరింగ్ చేస్తూ కుటుంబాన్ని పోషిస్తోంది. ఆర్థిక సమస్యల నేపథ్యంలో వారి మధ్య తరచూ గొడవలు జరిగేవి. గురువారం కూడా వారి మధ్య గొడవజరగడంతో మనస్తాపానికిలోనైన రాహుల్ గురువారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటిపై కప్పుకు కండువాతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కొద్దిసేపటికి ఇంటికి తిరిగివచ్చిన లీలావతి లోపలినుంచి గడియపెట్టి ఉన్నట్లు గుర్తించింది. పలుమార్లు పిలిచినా రాహుల్ పలుకకపోవడంతో చుట్టుపక్కల వారి సహాయంతో తలుపులు పగులగొట్టి చూడగా రాహుల్ ఉరికి వేళాడుతూ కనిపించాడు. అతడిని కిందకు దింపి గాంధీ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

అమ్మమ్మ మందలించిందని...

చిక్కడపల్లి: అమ్మమ్మ మందలించడంతో మనస్తాపానికి గురైన ఓ బాలుడు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. రిసాల కుర్షిద్ ప్రాంతానికి చెందిన డి.రాజు, సరిత దంపతుల కుమారుడు కల్యాణ్(16) చిక్కడపల్లిలోని ఓ జ్యుయలరీ షాప్‌లో పని చేస్తూ నెల రోజుల క్రితం మానేశాడు. అప్పటి నుంచి అతను తన అమ్మమ్మ శంకరమ్మ ఇంట్లో ఉంటున్నాడు. గత కొద్ది రోజులుగా అతను పనికి వెళ్లడంతో అతడి అమ్మమ్మ శంకరమ్మ మందలించింది. దీంతో మనస్తాపానికి లోనైన కళ్యాణ్ శుక్రవారం తెల్లవారుజామున బెడ్‌షీట్‌తో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

సాక్షి క్లాసిఫైడ్స్



FLAT FOR SALE

■ జూబ్లీహిల్స్ రోడ్ నెం. 10 C గాయత్రి హిల్స్‌లో నూతనంగా నిర్మించిన 2BHK ఫ్లాట్స్ (1100sft) గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్నవి. లోన్ సౌకర్యం కలదు. క్లియర్ టైటిల్. ఫోన్: 9848212776. [HA-812]

■ Mallapur, Near Nacharam, Habsiguda. 3BHK Premium Flats For Resale. Gated Community, Clubhouse, Ready To Occupy. Brand New. Call : 7702226063. [HA-1115]

■ Near Kowkur, Yapral, Sec-bad. Ready To Occupy 3BHK Flats 1,715 Sft & 1,945 Sft. Gated Community, Clubhouse. Nr. GHMC Park. Must See! 9246503300/ 9391059595/9502759933. [HA-1116]

HOUSE FOR SALE

■ 106 Sq.Yds, W/F Road - N/F Main Door Ready to Occupy With All Amenities 3rd Phase, Tps Krishna Nagar Cly, R.L Nagar, Nagaram PH: 9866940294, 6304996694. [H-788193]

■ Hayathnagar, Koheda, 133 yds, 1070 sft New 2 BHK House For Sale Walkable to ORR. Loans Avail. Skanda Developers. PH: 9121404586. [HA-14060]

■ Gandhinagar Fully Furnished Triplex House and Single Bedroom Portion (Second Floor) in 223 Sq.yds (Total 5000 sft). PH: 9248011156. [HA-96192]

LAND FOR SALE

■ తిరుపతి జిల్లా, నెల్లూరు జిల్లాకు దగ్గరలో రోడ్డు ప్రక్కన 250 ఎకరాల మరియు టేకు చెట్లు గల 110 ఎకరాల పొలం అమ్మబడును. వివరములకు సంప్రదించండి: 90007 31560. [NA-11620]

PLOT FOR SALE

■ బెంగుళూరు హైవే కొత్తూరు (నందిగామ) దగ్గర హైవేకి అతి సమీపంలో HMDA అప్రూవల్ గల రన్నింగ్ వెంచర్‌లో ప్లాట్స్ కలవు. సంప్ర।। 7799893899. [G-3117]

■ కొండే కోటీశ్వరులే 6 లక్షలకే 1210 గజాల 100 ఎకరాలదనం మొక్కల ప్లాటు ప్రకాశం జిల్లా కనిగిరి దగ్గర స్పాట్ రిజిస్ట్రేషన్ ఫ్రీ మేయింటెనెన్స్ ఫోన్: 9059862969. [H-801511]


■ 605 గజాల ఫార్మ్ ల్యాండ్ 4 లక్షలు, శ్రీగంధం, మలబార్ మొక్కలతో 12 సం।।లలో కోటిపైగా ఆదాయం. Nimz ల్యాండ్ మార్క్ నారాయణఖేడ్, సంగారెడ్డి. 9849768476. [H-787704]

■ Farm Plots@2250/- Sq.yd @ Nr balanagar, Bangalore high way, DTCP Norms, Fruit Plantation, Red Soil, Gtd Community. PH: 9652860980. [HA-30972]



FOR SALE

■ తూముకుంటలో రోజుకు 22,000/- నుండి 25,000/- కౌంటర్ ఉన్న కర్రీ పాయింట్ అమ్మకమునకు ఉన్నది. ఫోన్: 8367626626. [H-793569]



BUSINESS SERVICE



■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739. [H-801561]

BUSINESS OFFER

■ "అద్భుత అవకాశం E bike కేవలం 15,000/- రూ. "పెట్టుబడితో మీరు సొంతంగా వ్యాపారం చేసి రోజు 5,000/- నుండి 50,000/- నిరుద్యోగులు ప్రతిఒక్కరూ సంపాదించే సువర్ణ అవకాశం. సంప్ర: 9666689464. [H-801464]

PERSONAL CARE



CHANGE OF NAME

■ I, Ravinder Mogilicherla S/o M. Yadagiri, R/o H.No. 12-11-1541, Boudha- nagar, Warasiguda, Sec'bad TS. My Name In SSC as Ravinder Adding My Sur Name to RAVINDER MOGILICHERLA Both Names Are Same Person For All Purpose [H-787909]

OLD AGE HOME

■ వృద్ధులకు, బెడ్‌పేషెంట్స్‌కు, దీర్ఘ వ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24గం।। వైద్య, భోజనం వసతి ఉప్పల్, ECIL, Hyd సంప్ర: 9949520296, 7981467036. [H-788123]



■ హైదరాబాద్ లో ఉద్యోగ అవకాశం ఇంటి పని మనిషి కావలెను. (F) వయస్సు: 18-25 సం. & ఆంధ్ర వంట మనిషి కావలెను (F) (రూమ్+భోజనం వసతి కల్పించబడును). సంప్ర: 9133343652 / 7337322201. [H-787963]

■ 24 గం।। ఇంట్లోనే ఉంటూ బేబీ కేర్, వృద్ధులను చూసుకొనుటకు & వంట పనికి అర్జెంటుగా అనుభవం ఉన్నా / లేకున్నా స్త్రీలు కా. ఆకర్షణీయమైన జీతం: 15-18 వేలు, రూం+భోజనం ఫ్రీ. ఫోన్: 9398165519. [H-787908]

■ రామ రామ కృష్ణ కృష్ణ హోమ్ కేర్ నందు పనిచేయుటకు వృద్ధులు, పేషెంట్లను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనము, జీతం: 16k to 18k ఏజెంట్ కమీషన్ 5k ఫోన్: 8374477022 / 8919437897. [H-788060]

■ జూబ్లీహిల్స్‌లో ఉన్న Sentini ఆఫీస్‌లో పనిచేయుటకు డ్రైవర్ కావలెను. సంప్రదించండి: 8096669114. [H-189641]

■ మహిళలు కావలెను. ఫ్రీ రూం+భోజనం, జీ: 18-30 వేల వరకు మ్యాన్‌పవర్ ఏజెంట్‌కు 1 మనిషికి 5000/- రూ.ల కమీషన్. ఫోన్: 9966310431/ 8886733005. [HA-10846]

■ హైదరాబాద్ బేగంపేట జూబ్లీహిల్స్ ప్రముఖ పరిశ్రమలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు, ఆఫీస్ బాయ్స్& హౌస్ కీపింగ్ బాయ్స్ కావలెను. సంప్ర।। 98489 77496, 92980 11777. [B-1255230]

■ బాలాజీ గ్రూప్(AP&న్యూఢిల్లీ నెం-1)శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల, పేషెంట్ల సేవకు, ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F స్టాఫ్ కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు, ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281465283/9281465282. [H-787776]

■ పూజిత హోంకేర్: పేషెంట్లు, బేబీకేర్, ఇంటి / వంట పని చేయుటకు స్త్రీలు, పురుషులు, కేర్ టేకర్స్ కావలెను. రూం+భోజనం ఫ్రీ. జీతం: 15-20 వేలు. ఫోన్: 8801821210. [H-793577]

■ రామకృష్ణ గ్రూప్ (AP&న్యూఢిల్లీ నెం-1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల, పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F స్టాఫ్ కావలెను. భో+వ+జీతం 15-21 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9515119570/9505701122. [H-787775]

■ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి+ భోజనం. జీ : 18K. Ph: 9640258899, 9640468899 [H-793680]

■ Licimf Looking Talented Female Sales Tl & Tm For Voice Process With Good Sales Exp. Communication in English is Must Sal: 3.6-7.2 Lpa, Yearly BO¶eonus Rs. 2.4 Lacks Joing Bonus: Iphone / Gold Necklace, Location: Kukatpally. Call ? WhatsApp Your Resume@9741111166. [HA-08254]

■ Required Telangana District Wise Need Medical Representatives Having 5yrs Exp Dynamic Ready to do Accept Any Challenge Salary: 2 Lacks Per month + good Incen interview through Whatsapp Video Call: 9700277613. [HA-31292]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు — జోన్ సెంటర్స్

సాక్షి క్లాసిఫైడ్స్ 3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

దిల్‌సుఖ్‌నగర్	9912348016	రాజేంద్రనగర్	9010202372
ఎల్.బి.నగర్	9912225475	కూకట్‌పల్లి	9912225476
తార్నాక	9010202751	బాలానగర్	9951602997
సికింద్రాబాద్	9010299013	మల్కాజ్‌గిరి	9505507562
చిక్కడపల్లి	9010188892	మెహదీపట్నం	9912225468
అబిడ్స్	9705144457	చందానగర్	9010213322
అమీర్‌పేట	9505507563	ఉప్పల్	7095250115

వివరాలకు : 6-3-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34 Ph: 040-2325 6000, Ext : 6235 Cell : 9912225453

LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

LIC HFL LIC HOUSING FINANCE LTD With you, for your dream home

201, 2వ అంతస్థు, క్రిష్ సఫైర్, సౌత్ బ్లాక్, సర్వే నం.88, మాదాపూర్, హైటెక్ సిటీ మెయిన్ రోడ్, హైదరాబాద్ - 500 081

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, (LIC HFL) అధీకృత అధికారియగు దిగువ సంతకందారు దిగువ తెలిపిన రుణగ్రహీతలు/ తనఖాదారులకు డిమాండ్ నోటీసు జారీ చేసి సదరు నోటీసులలో పేర్కొన్న చెల్లించవలసిన బకాయి మొత్తం తిరిగి చెల్లించాల్సిందిగా కోరారు. అయితే రుణగ్రహీతలు/ తనఖాదారులు సదరు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13 (4) క్రింద మరియు సెక్షన్ 14 క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు దిగువ తెలిపిన ఆస్తులను **భౌతికంగా స్వాధీనం** చేసుకున్నారు.

క్ర. సం.	లోన్ నం./ రుణగ్రహీత/ సహరుణగ్రహీత పేరు	ఆస్తి చిరునామా మరియు ఫ్లాట్ విస్తీర్ణం/ UDS భూమి	రిజర్వు ధర	బయానా (రిజర్వు ధరలో 10%) తనిఖీ తేదీ & సమయం	బ్యాంక్ వివరాలు (దిగువ తెలిపిన ఖాతాకు బయానా బదిలీ చేయవలెను)
1.	లోన్ A/c No.: 7104000214252 పేరు: శ్రీ సాయిమహేష్ భాగవతుల	రిజిస్టర్ సేల్‌డీడ్ నం. 454/2017 తేది 06.02.2017 ప్రకారం శ్రీ సాయిమహేష్ భాగవతులకు చెందిన రంగారెడ్డి జిల్లా, పెద్ద అంబర్‌పేట నగరపంచాయితీ, హయత్‌నగర్ రిజిస్ట్రేషన్ ఉప-జిల్లా పరిధిలోని అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మండలం, కుంట్లూరు గ్రామం పర్గగల సర్వే నం. 79 మరియు 83లో ఆర్‌సిసి రూఫింగ్‌తో 1767 చ.అ. ప్లింత్ ఏరియా కలిగిన 198.15 చ.మీటర్లకు సమానమైన 237 చ.గజాల విస్తీర్ణం గల ఫ్లాట్ నం.2లోని ఇల్లు యావత్తు మరియు **సరిహద్దులు:** ఉత్తరం: ఫ్లాట్ నం.1, దక్షిణం: ఫ్లాట్ నం.3, తూర్పు: 25 అ. వెడల్పు రోడ్డు, పశ్చిమం: ప్లాట్లు చేయబడిన ఏరియా.	రూ. 94,25,000/-	EMD- రూ.9,42,500/- తనిఖీ తేదీలు: 03.02.2024 10.02.2024 17.02.2024	ఖాతా నంబర్:- HFLESEHYKT14252 IFSC కోడ్:- UTIB0CCH274 ఆస్తి ఐడి:- SEHYKT14252
2.	లోన్ A/c No.: 710100012633 పేరు: శ్రీ రాము చవ్వా	రిజిస్టర్ సేల్‌డీడ్ నం. 6598/2017 తేది 05.05.2017 ప్రకారం చెవ్వ రాముకు చెందిన రంగారెడ్డి జిల్లా, ఎల్బీనగర్ రిజిస్ట్రేషన్ ఉప-జిల్లా, బడంగ్‌పేట నగరపంచాయితీ పరిధిలోని బాలాపూర్ రెవెన్యూ మండలం (గతంలో సరూర్‌నగర్ రెవెన్యూ మండలం), అల్మాస్‌గూడ గ్రామం పర్గగల సర్వే నం. 122లో ఆర్‌సిసి రూఫ్‌తో 1603.25 చ.అ. ప్లింత్ ఏరియా కలిగిన 167.23 చ.మీటర్లకు సమానమైన 200 చ.గజాల విస్తీర్ణం మొత్తంలో 81 చ.గజాల విస్తీర్ణం గల ఉత్తరం భాగంలోని ప్లాట్ నం.15 మరియు 119 చ.గజాల విస్తీర్ణం గల దక్షిణ భాగంలోని ప్లాట్ నం.16లోని ఇల్లు యావత్తు మరియు **సరిహద్దులు:** ఉత్తరం: ప్లాట్ నం.16 ఉత్తర భాగం, దక్షిణం: ప్లాట్ నం.15 దక్షిణ భాగం, తూర్పు: 20 అ. వెడల్పు రోడ్డు, పశ్చిమం: పొరుగువారి భూమి.	రూ. 91,50,000/-	EMD- రూ.9,15,000/- తనిఖీ తేదీలు: 03.02.2024 10.02.2024 17.02.2024	ఖాతా నంబర్:- HFLESEHYAP12633 IFSC కోడ్:- UTIB0CCH274 ఆస్తి ఐడి:- SEHYAP12633

ఇ-వేలం వెబ్‌సైట్	https://www.auctionbazaar.com
టెండర్/ సీల్డ్ బిడ్ దాఖలుకు చివరి తేదీ	27.02.2024 సా.5:00 గం. లోగా (ఆన్‌లైన్ విధానంలో మాత్రమే)
ఇ-వేలం తేదీ	28.02.2024 మ.12:00 గం. నుండి మ.1:00 గం. వరకు

పైన తెలిపిన సదరు ఆస్తులు/ ప్రాపర్టీస్ యొక్క ఇ-వేలం అమ్మకం కొరకు ఈ బహిరంగ ప్రకటనకు (SARFAESI, చట్టం 2002 మరియు అందులోని నియమ నిబంధనల ప్రకారం) తదుపరి "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే" మరియు "అక్కడ ఏమి ఉన్నదో అదే" ప్రాతిపదికపైన సదరు ఆస్తుల కొనుగోలుకు సీల్డు కవర్‌లు లేదా ఆన్‌లైన్ విధానంలో LIC HFL ఆఫర్లు కోరుతోంది.
వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు దిగువ తెలిపిన విధంగా ఉన్నాయి

1. ఇ-వేలం "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు అక్కడ ఏమి ఉన్నదో అదే" ప్రాతిపదికపైన మరియు ఎటువంటి సహాయం లేని ప్రాతిపదికపైన జరుగుతుంది మరియు "ఆన్‌లైన్"లో నిర్వహించబడుతుంది. ఇ-వేలం LIC-హౌసింగ్ ఫైనాన్స్ ఆమోదిత ఇ-ఆక్షన్ సర్వీస్ ప్రొవైడర్ **"M/s Arca Emart Pvt Ltd"** ద్వారా నిర్వహించబడుతుంది. కాగోరు బిడ్డర్లు పోర్టల్ **https://www.auctionbazaar.com**లో తమ పేర్లు తప్పనిసరిగా నమోదు చేసుకొని మరియు వారి యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉచితంగా పొందవలెను. కాగోరు బిడ్డర్లు ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణ సర్వీస్ ప్రొవైడర్ **AUCTIONBAZAAR.COM** నుండి ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణ పొందవచ్చును. హెల్ప్‌లైన్ నం. **+91-9581498999, +91-9603716999, ఇ-మెయిల్ ఐడి: contact@auctionbazaar.com**
2. ఇ-వేలం అమ్మకం SARFAESI చట్టం/ రూల్స్ 2002లో నిర్దిష్టపరిచిన నిబంధనలు మరియు దిగువ/వెబ్‌సైట్‌లో తెలిపిన నియమ నిబంధనలకు లోబడి ఉంటుంది, కాగోరు/పాల్గొనే బిడ్డర్లచే దాఖలు చేయబడే ఆఫర్/బిడ్ డాక్యుమెంట్లలోని నిబంధనలకు లోబడి కూడా ఉంటుంది.
3. ప్రతీ బిడ్డరు ఆన్‌లైన్ ఇ-వేలంలో పాల్గొనే నిమిత్తం అతను/ ఆమె సొంత ఇ-మెయిల్ చిరునామా కలిగి ఉండవలెను. ఒకసారి కాగోరు బిడ్డరు LICHFL యొక్క అధీకృత అధికారి సమక్షంలో అర్హత పొందిన టెండరుదారుగా అధికారికంగా నమోదైతే, డాక్యుమెంట్ దాఖలు చేయడం ద్వారా ఇ-వేలం బిడ్డింగ్ ప్లాట్‌ఫారం ద్వారా పాల్గొనుటకు అతను/ ఆమె ఆసక్తిని తెలియజేయవలసి ఉంటుంది. ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ నుండి అతను/ ఆమె లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ సేకరించుకొనుట టెండరుదారు/ ఆన్‌లైన్ బిడ్డరు యొక్క పూర్తి బాధ్యత.
4. పైన తెలిపిన ఆస్తులు ప్రతీ ఆస్తికి విడిగా పైన తెలిపిన రిజర్వు ధర కంటే తక్కువకు విక్రయించబడవు. సదరు డిపాజిట్/లు గెలుపొందిన బిడ్డరు/ల విషయంలో సర్దుబాటు చేయబడును. లేనట్లయితే వాపసు చేయబడును. సదరు బయానా డిపాజిట్/లపై ఎటువంటి వడ్డీ రాదు. గెలుపొందిన బిడ్డరు చెల్లింపులు చేయడంలో విఫలమైతే లేదా ఏ విధంగా అయినా సేల్ టెండరు/ వేలం నియమ నిబంధనలను పాటించడంలో విఫలమైతే, ఇదివరకే డిపాజిట్ చేసిన మొత్తం స్వాధీనం చేసుకోబడుతుంది మరియు అతను/ ఆమె అట్టి స్వాధీనం చేసుకోబడిన మొత్తంపై ఎటువంటి క్లెయిమ్‌ను కలిగి ఉండరు.
5. టెండర్లు తెరిచిన తరువాత, రిజర్వు ధర కంటే తక్కువ కాకుండా తమ బిడ్లను దాఖలు చేసిన కాగోరు బిడ్డర్లకు అధీకృత అధికారి సంపూర్ణ విచక్షణ మేరకు బిడ్డింగ్ మొత్తాన్ని పెంచుకునేందుకు ఒక అవకాశం ఇవ్వబడుతుంది.
6. గెలుపొందిన బిడ్డరు/లు అమ్మకానికి సంబంధించి అధీకృత అధికారిచే ఆఫర్ అంగీకారం పొందిన మీదట వెంటనే ఇదివరకే చెల్లించిన బయానాను సర్దుబాటు చేస్తూ అమ్మకం ధరలో 25% మొత్తాన్ని డిపాజిట్ చేయవలెను. విఫలమైతే బయానా డిపాజిట్ స్వాధీనం చేసుకోబడుతుంది. అమ్మకం ధరలోమిగిలిన 75% మొత్తం అధీకృత అధికారి ఏకైక విచక్షణపై అమ్మకం నిర్ధారించిన తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించవలెను. నిర్ణీత కాలవ్యవధిలోగా మిగిలిన మొత్తం డిపాజిట్ చేయడంలో విఫలమైతే, డిపాజిట్ చేసిన మొత్తం స్వాధీనం చేసుకోబడుతుంది. అధీకృత అధికారి స్వాధీనం చేసుకునేందుకు గెలుపొందిన బిడ్డరుకు ఎటువంటి తదుపరి నోటీసు ఇవ్వవలసిన అవసరం లేదు.
7. **ప్రతీ బిడ్ కోసం బిడ్డింగ్ ఇంక్రిమెంట్ కోసం రూ.15000/- (పదిహేను వేల రూపాయలు మాత్రమే) లేదా రూ.15000/- (పదిహేను వేల రూపాయలు మాత్రమే) ఇంక్రిమెంట్ గుణకాలలో నిర్ణయించబడింది.**
8. బిడ్డర్లు "కొనుగోలుదారులకు హెచ్చరిక" (కొనుగోలుదారు జాగ్రత్త) సూత్రానికి లోబడి ఉండవలెను మరియు సంస్థ లేదా సెక్యూర్డ్ ఆస్తి యొక్క ఏవేని తాకట్టు రుణభారాలు, చట్టబద్ధ బకాయిలు, ఆస్తిపన్ను ఎరియర్స్, ఆదాయపన్ను, ఎక్సైజ్ సుంకం, లేబర్ బకాయిలు, విద్యుత్ మరియు నిర్వహణ బకాయిలు మొ॥ వాటిని కనుగొనేందుకు తమ సొంత తగు జాగ్రత్త వహించవలసిందిగా సూచించబడుతున్నారు. గెలుపొందిన బిడ్డరు అన్ని బిటిగోయింగ్ అనగా మున్సిపల్ పన్నులు, నిర్వహణ/ సొసైటీ చార్జీలు, విద్యుత్ చార్జీలు, నీటి చార్జీలు, స్టాంప్ సుంకం, రిజిస్ట్రేషన్ చార్జీలను (వర్తిస్తే), అమ్మకం ధర కాకుండా సంబంధిత ఆస్తులకు సంబంధించిన అన్ని బిటిగోయింగ్ సహా ఏవేని మరియు అన్ని ఇతర అనుషంగిక చార్జీలు, వ్యయమును భరించవలెను.
9. గెలుపొందిన బిడ్డరు రిజిస్ట్రేషన్ ఫీజు, స్టాంప్ సుంకం, పన్నుల వంటి అమ్మకం సర్టిఫికెట్‌పై చెల్లించదగు చార్జీలు/ ఫీజులు లేదా అతను/ఆమె పేరున బదిలీ చేసిన సెక్యూర్డ్ ఆస్తిని వదిలి చెల్లించదగు ఏవేని ఇతర సుంకాలను భరించవలెను.
10. అమ్మకం సర్టిఫికెట్ గెలుపొందిన బిడ్డరు పేరున మాత్రమే మరియు పూర్తి/ అమ్మకం ధర అందిన తరువాత మాత్రమే జారీ చేయబడుతుంది.
11. ఇ-వేలం అమ్మకం నియమ నిబంధనల ప్రకారం పైన తెలిపిన ఆస్తుల కొనుగోలు కోసం కాగోరు బయ్యర్/ కొనుగోలుదారును వారు తీసుకురావచ్చని రుణగ్రహీత/లు, తనఖాదారు/లు మరియు గ్యారంటార్/లకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.
12. పైన తెలిపిన సదరు ఆస్తుల తనిఖీ కోసం పైన తెలిపిన తేదీలలో ముందస్తు అపాయింట్‌మెంట్‌పై ఏర్పాటు చేయబడును. **క్ర.సం.1 మరియు 2 క్రింద ఉన్న ఆస్తుల తనిఖీ కోసం సంప్రదించండి మొబైల్ నం.లు: 9949901281, 9666247000**
13. ఎటువంటి కారణం లేదా ముందస్తు నోటీసు లేకుండా టెండరు అమ్మకాన్ని/ వేలాన్ని రద్దుచేయుటకు/ అంగీకరించుటకు/ తిరస్కరించుటకు/ మార్పుచేయుటకు / మాడిఫైచేయుటకు/ వాయిదావేయుటకు LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ లేదా దాని అధీకృత అధికారి హక్కు కలిగి ఉన్నారు. అమ్మకం LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ లేదా దాని అధీకృత అధికారిచే నిర్ధారణకు లోబడి ఉంటుంది.
14. అధీకృత అధికారి ఉత్తమ పరిజ్ఞానం మరియు సమాచారం మేరకు ఆస్తిపై ఎటువంటి ఇతర తాకట్టు రుణభారాలు లేవు. అమ్మకానికి ఉంచిన ఆస్తికి సంబంధించి ప్రభుత్వానికి లేదా ఎవరికైనా ఏవేని చార్జీ, లీన్ మరియు తాకట్టు రుణభారం, ఆస్తి పన్ను లేదా ఏవేని ఇతర బకాయిలకు LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ బాధ్యత వహించదు.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనలు మరియు ఆస్తుల యొక్క పూర్తి వివరణ కోసం ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ "M/s Arca Emart Pvt Ltd" మరియు వెబ్‌సైట్ https://lichousing.auctionbazaar.com రిఫర్ చేయండి.

తేది: 20-01-2024
ప్రదేశం: హైదరాబాద్

సం/- అధీకృత అధికారి
LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, హైదరాబాద్